JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి । మంగళవారం 04-11-2025
Medchal - Malkajgiri । Tuesday 04-11-2025
jayabherinews
సంపుటి : 02 । సంచిక : 158 । పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 158 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com



2 లో

# నారసింహుడికి దిక్కెవరు..?

- యాదాద్రి ఆలయంలో రామారావు లాంటి వారెందరో
- ఆలయాన్ని రక్షించాల్సిన అధికారులే రాబందులై పీక్కతింటున్నారు
- దేవదేవుడికే పంగనామాలు పెట్టి నిలువునా దోచేస్తున్న వైనం
- ఆలయంలో బంగారు ఆభరణాలు.. కానుకల లెక్కలు తేల్చాలంటున్న భక్తులు

జయభేరి, యాదగిరిగుట్ట:

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పంచ నారసింహ క్షేత్రం..భక్తుల కొంగు బంగారమైన శ్రీలక్ష్మీ నారసింహుడి ఆలయానికి దిక్కులేకుండా పోయింది. మనుషులకు ఆపద వస్తే దేవుడే దిక్కు అంటారు.. కానీ ఇక్కడి అధికారులను చూస్తే మాత్రం దేవుడికి దిక్కెవరు అనేలా ఉంది. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని రక్షించాల్సిన అధికారులే ఇక్కడ రాబందులై అందిన కాడికి దోచుకుతింటున్నారు. అటు భక్తులను,ఇటు నారసింహుడి ఆలయ ఖజానాకు గండికొడుతూ తమ ఆస్తులను కూడబెడుతూ జల్సాలు చేస్తున్నారు. ఇటీవల ఏసీబీకి పట్టుబడ్డ రామారావు ఒక్కడే కాదు యాదగిరీశుడి ఆలయంలో అడుగడుగునా రామారావు లాంటి అధికారులే దర్శనమిస్తారు. యాదగిరిగుట్టకు వస్తే భక్తుల పాపాలు పోవడం అటుంచుతే నిలువునా మునగడం కాయమని అనుకునే పరిస్థితికి అధికారులు తీసుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత గత ప్రభుత్వం యాదగిరిగుట్టను మహాద్భుతంగా ఆలయాన్ని పునర్నిర్మించి భక్తులకు దర్శనాలు కల్పించింది. ప్రస్తుతం ప్రభుత్వం కూడా అదే ఆచారాన్ని కొనసాగిస్తూ నారసింహుడి దర్శనానికి వచ్చే భక్తుల కోసం తగు చర్యలు తీసుకుంటుంది. కానీ ఇక్కడున్న అధికారులు మాత్రం దోచుకోవడం కోసమే తమకు విధులు ఉన్నాయన్నట్టు వ్యవహరిస్తున్నారు.



## చేవెళ్ల ప్రమాదంపై రాష్ట్రపతి దిగ్భ్రాంతి

జయభేరి, న్యూఢిల్లీ:

చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో అనేక మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే బాధిత కుటుంబ సభ్యులకు దేవుడు ధైర్యం ఇవ్వాలని ఆమె ప్రార్థించారు. ఈ ఘటనలో గాయపడిన ప్రయాణికులు త్వరగా కోలుకోవాలని రాష్ట్రపతి ఆకాంక్షించారు.

## మిర్జాగూడా ఘటనపై కేసీఆర్ సంతాపం



జయభేరి,హైదరాబాద్:

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొన్న ఘోర ప్రమాదంలో ప్రయాణికులు దుర్మరణం పాలైన ఘటనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు సంతాపాన్ని ప్రకటించారు. మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు గాయపడిన ప్రయాణికులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## క్షతగాత్రులకు 2 లక్షల పరిహారం

- చేవెళ్ళ బస్సు ప్రమాద మృతులకు ప్రభుత్వం నుండి 5 లక్షలు.. ఆర్టీసీ నుండి 2 లక్షలు రూపాయల ఎక్స్ గ్రేషియా



జయభేరి,చేవెళ్ల :

చేవెళ్ళ బస్సు ప్రమాద బాధితులను పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కాలేజీ లో పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్. వారి ఆరోగ్య పరిస్థితి పై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బస్సు ప్రమాద దుర్ఘటనలో చనిపోయిన మృతదేహాలకు చేవెళ్ళ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్ట్ మార్టం నిర్వహణ పై అధికారులతో మాట్లాడారు. ఎప్పటికప్పుడు ఆర్టీసీ, పోలీస్, వైద్యశాఖ అధికారులతో మాట్లాడుతూ సమన్వయం చేశారు. ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు పరిశీలించారు.



## ఆర్టీసీ బస్సు, లారీ ఢీ 20 మంది మృతి

రంగారెడ్డి :

రంగారెడ్డి జిల్లాలో సోమవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డులో 20 మంది ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందగా, పలువురు తీవ్ర గాయాలపాలయ్యారు... చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఘటన జరిగింది. కంకర లోడుతో వెళ్తున్న టిప్పర్ లారీ, తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును బలంగా ఢీకొట్టింది. తాండూరు నుంచి హైదరాబాద్కు సుమారు 70 మంది ప్రయాణికులతో వస్తున్న ఆర్టీసీ బస్సును, ఎదురుగా వస్తున్న కంకర టిప్పర్ ఢీకొట్టింది. టిప్పర్లోని కంకర మొత్తం బస్సుపై పడిపోయింది. దీంతో బస్సులోని ప్రయాణికులు కంకర రాళ్ల కింద చిక్కుకుపోయి ఊపిరాడక ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు, స్థానికులు జేసీబీ సహాయంతో కంకరను తొలగించి, మృతదేహాలను, క్షతగాత్రులను బయటకు తీసారు. మృతుల్లో హైదరాబాద్లోని పలు కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఉన్నట్లు సమాచారం. ఘటనతో ఈ ప్రమాదంతో హైదరాబాద్బీజాపూర్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ స్తంభించింది. వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. ముఖ్యమంత్రి సీఎం రేవంత్రెడ్డి ప్రమాదం పై దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. ఘటనపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న సీఎం రేవంత్.. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రమాద వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలి. అందుబాటులో ఉన్న మంత్రులు ఘటనాస్థలికి వెళ్లాలని సూచించారు.

## ముగ్గురు అక్కాచెల్లెళ్లు మృతి

చేవెళ్ల :

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల లో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు మరణించారు. తాండూరుకు చెందిన ఎల్లయ్య గౌడ్ ముగ్గురు కూతుళ్లు నందిని (డిగ్రీ ఫస్టియర్), సాయిప్రియ (డిగ్రీ థర్డ్ ఇయర్), తనూష (ఎంబీఏ) హైదరాబాద్లో చదువుతున్నారు. ఇటీవల బంధువుల పెళ్లి ఉండటంతో సొంతూరుకు వచ్చారు. ఈ తెల్లవారుజామున తిరిగి హైదరాబాద్ వెళ్తుండగా బస్సు ప్రమాదం జరిగి చనిపోయారు.





## ఎస్ఎల్బీసీకి శ్రీకారం

- నల్గొండ రైతుల కలలను సాకారం
- SLBC టన్నెల్ ను పూర్తి చేసి మూడు లక్షల ఎకరాలకు సాగునీరు, లక్షలాది గొంతులకు తాగునీరు
- మాగ్నటిక్ జియో ఫిజికల్ సర్వే నిర్వహించి పెండింగ్ లో ఉన్న 9.8 కిలో మీటర్ల సొరంగం తవ్వకాన్ని పూర్తి చేయడానికి కార్యచరణ

జయభేరి, శ్రీశైలం :

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ టన్నెల్ పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఎన్ని అడ్డంకులొచ్చినా తొలగించుకుంటూ ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ పనుల కోసం నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ శాస్త్రవేత్తల నేతృత్వంలో అచ్చంపేట మండలం మన్నెవారిపల్లి వద్ద ముఖ్యమంత్రి గారి సమక్షంలో హెలికాప్టర్ ద్వారా హెలిబోర్న్ ఏరియల్ ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ సర్వే ప్రారంభమైంది. ఈ సందర్భంగా భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. “రెండు దశాబ్దాల కాలంగా పెండింగ్లో ఉన్న ఈ ప్రాజెక్టును మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి చేపట్టాం.

...మిగతాది 2 లో



## పీకేకు కింగ్ మేకర్ ఆశలు

జయభేరి, పాట్నా, నవంబర్ 3:

ప్రశాంత్ కిశోర్.. అలియాస్ పీకే.. దేశమంతటికీ తెలిసన పేరు.. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు బాగా సుపరిచితం.. తెలంగాణలో ఒకసారి కేసీఆర్ పార్టీని, ఏపీలో వైఎస్ జగన్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చాడు. ఎన్నికల వ్యూహకర్తగా గుర్తింపు పొందిన పీకే.. తన సొంత రాష్ట్రం బిహార్లో రెండేళ్ల క్రితం జన్‌సురాజ్ పేరుతో సొంత పార్టీ పెట్టుకున్నాడు. ప్రస్తుతం ఎన్నికల్లో పోటీ చేస్తున్నాడు. అన్ని పార్టీల గెలుపోటములను నిర్దేశించే పీకే.. తన పార్టీ గెలుపు ఓటములను మాత్రం అంచనా వేయడంలో విఫలమైనట్లే కనిపిస్తోంది. ఎందుకంటే.. ఈ ఎన్నికల్లో గెలిస్తే 150 సీట్లు వస్తాయి... ఓడితే 10 సీట్లు వస్తాయని పేర్కొనడమే ఇందుకు నిదర్శనం.బిహార్లో తొలి విడత ఎన్నికలు నవంబర్ 6న జరుగనున్నాయి. ఎన్నికలు సమీపిస్తుండగా, జన్ సురాజ్

...మిగతాది 2 లో

## మరిన్ని అవార్డులు అందుకోవాలి

- రాచకొండ సిపి సుధీర్ బాబు
- కేంద్రీయ గృహమంత్రి దక్షత పథక్ అవార్డ్ అందుకున్న సీఐ చంద్రబాబు



జయభేరి, హైదరాబాద్ :

కేంద్రీయ గృహమంత్రి దక్షత పథక్ అవార్డు అందుకున్న యాదాద్రి భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు నగరి రాచకొండ సిపి సుధీర్ బాబు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరిన్ని అవార్డు అందుకుని రాచకొండ కమిషనరేట్ కి మంచి పేరు తీసుకురావాలని కోరారు. రతదేశంలోని అన్ని రాష్ట్రాల పోలీసులలో విశిష్ట సేవలు అందించినందుకు గాను యాదాద్రి భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు కేంద్రీయ

...మిగతాది 2 లో



## ఉగ్రవాదం నుంచి కశ్మీర్‌కు విముక్తి

- పప్పు, తప్పు, అప్పు.. ఇండియా కూటమి నేతలపై యోగి సెటైర్లు

జయభేరి, పాట్నా:

బిహార్ లో ఎన్డీయే ప్రభుత్వం సాధించిన అభివృద్ధిపై విపక్ష 'ఇండియా' కూటమి తప్పుడు ప్రచారం చేస్తోందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. మహాత్మాగాంధీ మూడు కోతుల గురించి అందరికీ తెలిసే ఉంటుందని, ఇప్పుడు ఇండియా కూటమిలో మూడు

...మిగతాది 2 లో

మొదటిపేజీ తరువాయి

## నారసింహుడికి దిక్కెవరు..?

కొండపైకి వెళ్లే వాహనాల టోల్ గేట్ దగ్గర నుంచి మళ్లీ తిరిగొచ్చే వరకు బాబోయ్ మళ్లీ యాదగిరిగుట్టకు రావొద్దని అనేకులా చేస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ట్రాన్స్ ఫర్ చేసినా కొందరు అధికారులు మాత్రం తమ పలుకుబడి ఉపయోగించి ఇక్కడే తిష్టవేశారు. ఏసీబీకి పట్టుబడ్డ రామారావు దగ్గర దాదాపు వంద కోట్లకుపైగా ఆస్తులు గుర్తించినట్టు వార్తలొస్తున్నాయంటే మిగతా అధికారులు ఎంతంత కూడబెట్టాలో తలచుకుంటేనే ఆశ్చర్యమేస్తోంది. రామారావుతో పాటు అక్రమాలు,అవినీతి సొమ్ముతో జల్సాలు చేస్తున్న అధికారుల లెక్కలు కూడా తేల్చాలని భక్తులు కోరుతున్నారు.
యాదగిరిగుట్ట ఆలయంలో ఆభరణాల లెక్కేది..
శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి ఆభరణాల మాటేంటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి సేవ పేర్లతో కోట్లలో దండుకుంటున్న అధికారులు నారసింహుడి ఆభరణాలు విడిచి పెట్టారా.. లేక అందులోనూ చేయి పెట్టారా అనే అనుమానం భక్తుల్లో వ్యక్తమవుతోంది. శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి బంగారు, వెండి, ఇతర ఆభరణాలను వెంటనే లెక్కించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. స్వామివారికి కానుకల రూపంలో వచ్చిన ఆదాయం, ఇతర ఆస్తుల వివరాలపై వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని కోరుతున్నారు. స్వామివారి ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయనే పూర్తి వివరాలు వెల్లడించాలని, ఆభరణాలెన్నో లెక్కించి ప్రకటించాలని కోరుతున్నారు.



యాదగిరిగుట్ట ఆలయంలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. భగవంతుడి సేవ చేయాల్సిన అధికారులు భక్షకులుగా మారి దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. ఇంత పెద్ద ఆలయం కట్టామని చెప్పుకుంటున్నా ఇప్పటికీ భక్తులకు మాత్రం సరైన వసతులు కల్పించడం లేదు. స్వామి వారి ఆభరణాలు, కానుకల రూపంలో వచ్చిన వాటి వివరాలు వెంటనే వెల్లడించాలి. లేదంటే బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం.

**కర్రె ప్రవీణ్, భారతీయ జనతా పార్టీ యాదగిరిగు పట్టణ అధ్యక్షుడు**



శ్రీలక్ష్మీ నరసింహుడి ఆలయాన్ని అధికారులు భ్రష్టు పట్టిస్తున్నారు. ప్రతి రోజు ఏదో ఒక వివాదంలో ఆలయం నిలుస్తుందటే అధికారుల తీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అంతేకాకుండా స్వామివారి ఆభరణాలు ఉన్నాయో లేక వాటిని అమ్ముకున్నారో చూడాలి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కళ్లు తెరిచి యాదగిరిగుట్ట దేవస్థానంపైన పూర్తి నిఘా పెట్టాలి. అవినీతి చేస్తున్న అధికారులను వెంటనే సస్పెండ్ చేసి వాళ్ల ఆస్తులను ఆలయానికి అటాచ్ చేయాలి.

**గడ్డం చంద్రంగౌడ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ జనరల్ సెక్రటరీ**

## ఎస్ఎల్బీసీకి శ్రీకారం


ఆ క్రమంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని మిగిలిపోయిన 9.8 కిలోమీటర్ల పనుల కోసం ఎన్జీఆర్ఐ శాస్త్రవేత్తలు, టన్నెల్ నిర్మాణాల్లో అనుభవం కలిగిన ఆర్మీ అధికారుల సేవలను వినియోగించి ముందుకు వెళుతున్నాం. ఎన్జీఆర్ఐ నేతృత్వంలో నిర్వహిస్తున్న సర్వే వల్ల భూగర్భంలో 800 నుంచి 1000 మీటర్లలోపు ప్రతి 2.5 మీటర్లలో రాయి, నీటి ప్రవాహాలకు సంబంధించిన పరిస్థితి ఎలా ఉందన్నది తెలుస్తుంది. ఈ ప్రాజెక్టు ప్రాంతమంతా టైగర్ రిజర్వ్ ఉంది. పర్యావరణం విషయంలో కూడా చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. గ్రావిటీ ద్వారా 30 టీఎంసీలను 3 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల మందికి తాగునీరు సరఫరాకు ఉద్దేశించిన ఈ ప్రాజెక్టుకు 1983 లో పునాది పడినప్పటికీ ఆ తర్వాత రెండు దశాబ్దాల పాటు పనులు జరగలేదు. తిరిగి 2004 లో నల్గొండ జిల్లా ప్రజాప్రతినిధుల ఒత్తిడి మేరకు ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో ప్రాజెక్టు టన్నెల్ 1, టన్నెల్ 2 పనులు ప్రారంభమయ్యాయి. గ్రావిటీ ద్వారా నీటిని తరలించే ఈ ప్రాజెక్టు 44 కి.మీ టన్నెల్ కోసం ఆనాడు దాదాపు 33 కి.మీ పూర్తి చేయగా, గత ప్రభుత్వ హయాంలో దశాబ్దకాలం ఈ ప్రాజెక్టు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. ప్రాజెక్టును ప్రారంభించిన నాడు ప్రపంచంలోనే అత్యంత అధునాతన టన్నెల్ బోర్ మిషన్ ఉపయోగించి ప్రయోగాత్మకంగా పనులు చేపట్టారు. దేశంలోనే ఇదొక అత్యుత్తమ ప్రాజెక్టు. 44 కి.మీ టన్నెల్ ప్రాజెక్టు ప్రపంచంలోనే మరెక్కడా లేదు. ఈ ప్రాజెక్టు పూర్తయితే తెలంగాణకు మంచి పేరు రావడమే కాకుండా నయా పైసా ఖర్చు లేకుండా గ్రావిటీతో నీటిని సరఫరా చేయొచ్చు. ప్రస్తుతం ఏఎంఆర్ ప్రాజెక్టు ద్వారా తరలిస్తున్న నీటికి కేవలం విద్యుత్ చార్జీల కోసం ఏటా 500 కోట్ల రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. గడిచిన పదేండ్లలో కేవలం విద్యుత్ చార్జీలే 5 వేల కోట్లు చెల్లించాం. ఎస్ఎల్బీసీతో పాటు కృష్ణా నదిపై బీమా, నెట్టంపాడు, కోయిల్‌సాగర్ లాంటి ప్రాజెక్టులను పూర్తి చేయకపోవడం వల్ల సాధించుకున్న తెలంగాణ లక్ష్యం నెరవేరలేదు. కృష్ణా నదిపై ఏ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయని కారణంగా మన వాటా మనం వాడుకోలేకపోయాం. నికర జలాల హక్కులు కలిగినప్పటికీ పదేండ్లలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయకపోవడంతో తెలంగాణలోని ప్రాజెక్టులపై ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు అభ్యంతరం చెబుతోంది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్ఎల్బీసీని పూర్తి చేయాలని సంకల్పంతో ముందుకు వెళ్లినప్పుడు ఊహించని ప్రమాదం సంభవించింది. మాకెంతో బాధ కలిగించింది. ప్రమాదంలో మరణించిన కుటుంబాలను ఆదుకున్నాం. అందుకే అనుభవం, అత్యంత నైపుణ్యం ఉన్న వారిని ఇక్కడికి రప్పించాం. ప్రాజెక్టును పూర్తి చేయడానికి భారత సైన్యం నుంచి కూడా అధికారిని డిప్యుటేషన్‌పై తెచ్చుకున్నాం. ఈ క్రమంలో టన్నెల్ పనులను ముందుకు తీసుకెళ్లడానికి భూగర్భంలో ఉన్న పరిస్థితులను అధ్యయనం చేయడానికి ఈ సర్వేను చేపట్టాం. పైగా అదనంగా పైగా ఖర్చు లేకుండా ఆనాడు వేసిన అంచనాలతోనే ఈనాడు పనులు పూర్తి చేయనున్నాం. నీటి పారుదల ప్రాజెక్టుల విషయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలకు ఇప్పటికే తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ ప్రాజెక్టును పూర్తి చేయకపోతే ప్రజలు క్షమించరు. ఇప్పుడు పూర్తి చేసుకోలేకపోతే మరెప్పుడూ పూర్తి చేసుకోలేం. ఎన్ని అడ్డంకులొచ్చినా తొలగించుకుంటూ దీన్ని పూర్తి చేసుకోవలసిన బాధ్యత అందరిపైనా ఉంది. నిధులకు ఎలాంటి ఆటంకం లేదు. గ్రీన్ చానెల్ ద్వారా మంజూరు చేస్తాం. ప్రాజెక్టు పనులను పూర్తి చేయడానికి మర్లపాడు తండా, కేశీ తాండా, నక్కలగండి తాండా వాసులకు డిసెంబర్ 31 నాటికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లింపులు పూర్తి చేస్తాం. ఈ ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న వారికి ఎలాంటి నష్టం లేకుండా ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిది..” అని స్పష్టం చేశారు.

## మరిన్ని అవార్డులు అందుకోవాలి

గృహమంత్రి దక్షత పథక్ అవార్డ్ అందుకున్నారు. ఇందులో నాలుగు విభాగాలు ఉంటాయి. 1.స్పెషల్ ఆపరేషన్స్, 2.ఇన్వెస్టిగేషన్, 3.ఇంటలిజెన్స్, 4.ఫోరెన్సిక్ సైన్స్ లలో అద్భుత ప్రతిభ కనబరిచిన వారికి మినిస్ట్రీ ఆఫ్ సెంట్రల్ హోమ్ అఫైర్స్ వారు, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి (తేదీ: 31.10.2025) సందర్భంగా ఈ ‘కేంద్రీయ గృహమంత్రి దక్షత పథక్’ అవార్డ్స్ ప్రకటించారు. గతంలో ఈ నాలుగు విభాగాలకు నాలుగు వేర్వేరు అవార్డులు 1.స్పెషల్ ఆపరేషన్ మెడల్, 2.యూనియన్ మినిస్టర్ మెడల్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఇన్వెస్టిగేషన్, 3.అసాధారణ ఆసూచన కుశలత పథక్, 4.యూనియన్ మినిస్టర్ అవార్డ్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ ఇన్ ఫోరెన్సిక్ సైన్స్, పేర్లతో ఉండగా, ఫిబ్రవరి 2024 లో నాలుగు అవార్డులను కలిపి ఒకే అవార్డ్ పేరిట ఇవ్వాలని నిర్ణయించినారు. ఈ సంవత్సరం తమ విధి నిర్వహణలో అత్యంత సమర్థతతో డ్యూటి చేసిన IG స్థాయి అధికారి నుండి కానిస్టేబుల్ స్థాయి అధికారి వరకు మొత్తం 1466 మంది పోలీసు అధికారులకు భారత ప్రభుత్వం ఈ అవార్డ్ ప్రకటించినది. ఇందులో పహల్గామ్ ఉగ్ర దాడికి తెగబడిన ఉగ్రవాదులను ఏరివేయడానికి భారత సైన్యం, భద్రతా దళాలు, జమ్మూ పోలీసులు సంయుక్తంగా చేపట్టి విజయం సాధించిన ‘ఆపరేషన్ మహాదేవ్’ లో పాలుపంచుకున్న కాశ్మీర్ రేంజ్ IG వి.కె.బిర్డీ, శ్రీనగర్ సీనియర్ SP జీ.వీ.సందీప్ చక్రవర్తి లతో సహా 19 మంది జమ్మూకాశ్మీర్ పోలీసులు ఈ అవార్డ్ గ్రహీతలలో ఉన్నారు. మన తెలంగాణా రాష్ట్రం నుండి ఎంపికైన అధికారులు ఇన్స్పెక్టర్లు: 1.చంద్రబాబు నగరి, భువనగిరి రూరల్ సిఐ, రాచకొండ, ఉపేందర్ రావు జాల, ఇన్స్పెక్టర్, సైబరాబాద్, తిరుపతి వాసాల, ఇన్స్పెక్టర్, సిఐ సెల్, వారు నేర పరిశోధనలో విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎన్నికైనారు. అదేవిధంగా స్పెషల్ ఆపరేషన్ విభాగంలో సిఐ సెల్ కు చెందిన ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు 1.ఏ.లక్ష్మణ్ రావు, 2.జి.జాకబ్ లు ఈ అవార్డుకు ఎన్నికైనారు.

# పాలకులకు సిగ్గులేదు.. ఓటర్లకు బుద్ధి రాదు...

**మృతుల కుటుంబాలను ఎవరు ఓదార్చగలరు..? తప్పు నాది కాదంటే నాది కాదు అంటున్న ఈ నాయకులను ఏం చేయాలి? చనిపోయిన తర్వాత పరామర్శించే నాయకుల పట్ల ప్రజలు ఎలా తిరగబడాలి? ఇలా ప్రశ్నలను సంధించాలంటే ముందు మనలో నిజాయితీ ఉండాలి. నోటుకు ఓటును అమ్ముకుంటే ఇలాంటి పరిస్థితి రాబోయే రోజుల్లో మళ్ళీ తెచ్చుకుందామా...!?**



**జయభేరి, హైదరాబాద్ :**

మీకు కోపం రావచ్చు కానీ చేవెళ్ల బస్సు ప్రమాదం ఒక్కసారి గుర్తుకు వస్తే గుండె పగిలిపోవాల్సిందే.. గత పాలకుల నిర్లక్ష్యం ఆ పాలకులకు కాసులు తీసుకొని ఓట్లు గుమ్మరించిన ఓటర్ల దౌర్భాగ్యం... అయ్యో ఓటర్లను ఏమీ అనొద్దు కదా.. డబ్బులు వాళ్ళు ఇచ్చారు తీసుకొని మేము వేశాం అని తెప్పదాటు మాటలు మాట్లాడొచ్చు. వాస్తవానికి ఘటన జరిగిన దానిని ఒక్కసారి గమనిస్తే.. అసలు వాస్తవ విషయాల్లోకి వెళితే.. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ గేటు బీజాపూర్ నేషనల్ హైవే పై జరిగిన కంకర టిప్పర్, ఆర్ టిసి బస్సు ఢీకొన్న సంఘటనలో అసలు వాస్తవాలు.....
ఉదయం 4.45 తాండూర్ నుంచి హైద్రాబాద్ బయలుదేరిన బస్సు ఉదయం 6.15 వరకు మీర్జగూడ సమీపంలోకి వచ్చింది. చేవెళ్ల నుంచి వికారాబాద్ వైపు వస్తున్న కంకర లోడ్ టిప్పర్ రోడ్డులో పెద్ద గుంత పడటం వల్ల రైట్ సైడ్ బస్సు వైపు తిప్పాడు. 40 టన్నుల బరువున్న టిప్పర్ అదుపు తప్పి మొత్తం బస్సు పైకి దూసుకెళ్లింది. ప్రమాదంలో 21 మందికి పైగా ప్రయాణికులు మరణించారు.అందులో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కచెల్లెలు, ఇద్దరు ఆడపిల్లలు ఉన్న తల్లి తండ్రులు చనిపోవటం బాధాకరం. ఈ ప్రమాదంలో చిన్న పిల్లలు మహిళలు నిస్సహాయ స్థితిలో మరణించటం అందరిని కంటతడి పెట్టించింది. ఈ ప్రమాదానికి పూర్తి బాధ్యత ప్రస్తుత, గత ప్రభుత్వాల పాపమే.
ఎన్నికలు వస్తున్నాయి పోతున్నాయి పార్టీలకు ఆ పార్టీలకు సంబంధించిన నాయకులకు గెలుపు ఓటములు సర్వసాధారణం అయిపోయినాయి. కానీ నేనే గెలవాలి అంటే నేనే గెలవాలి అంటూ ఎన్నికల్లో ఏడ పెడ ఖర్చు చేసే నాయకులు దీనికి సమాధానం చెప్పాలి. నాయకులే పాలకులైన తర్వాత ఖర్చు చేసిన సొమ్మును రాబట్టుకోవడానికి వాళ్ళు అధికారాన్ని దుర్వినియోగం చేసుకుంటారు కానీ ప్రజా ప్రయోజనాలని దృష్టిలో పెట్టుకోరు అనేదానికి ఈ ఘటన నిదర్శనం కాదా.. 77 ఏళ్ల స్వతంత్ర భారతావనిలో ఇంకా గ్రామాల్లో రోడ్లు బాగాలేవు రోడ్లు బాగున్న బస్సులు కూడా రావట్లేదు అంటే తెలంగాణ రాష్ట్రంలో ఎవరు నమ్మరు కానీ ఇదే పచ్చి నిజం... పాలకులు నిర్లక్ష్యం చేయడానికి ప్రధాన కారణం అవినీతి.. ఓటర్లు ఓటు వేయడానికి నిజాయితీతో ఓటు వేస్తే ప్రశ్నించే తత్వాన్ని మేల్కొల్పినట్టే... నోటు తీసుకోకుండా ఓటు వేస్తే ఇవాళ ఈ ఘటన జరిగేదా... ముందు ముందు రాబోయే ఘటనలను ఎవరు ఆపాలి.. మృతుల కుటుంబాలకు లక్షల రూపాయలు గుమ్మరించే తెలంగాణ ప్రభుత్వం పోయిన ప్రాణాలను తిరిగి తెస్తుందా.. ఇలా ఎన్నో ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.. క్షతగాత్రుల మాటలు వింటే గత పాలకులు నేటి పాలకులు ఏం సమాధానం చెబుతారు. రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ప్రభుత్వం దీన్ని రాజకీయం చేయొద్దు అని వేదాలు వల్లిస్తుంటే మృతుల కుటుంబాల్లో విషాదాన్ని ఆ కడుపుకోతని ఎవరు ఓదార్చగలరు... ప్రజాస్వామ్యం ఖూనీ అయిపోతుంది అంటే ఎలాగో తెలియని ఈ ప్రజలకు ఈసారైనా కనువిప్పు కలుగుతుందేమో చూడాలి..
ఎవరు చస్తే మనకి ఏంటి ఎవరు ఎటు పోతే మనకేంటి మనం క్షేమంగా ఉన్నాం కదా అని అనుకునే జనాలు లేకపోలేదు... ఈ ఘటన వాళ్ల కుటుంబాల్లో వస్తే అప్పుడు తెలుస్తుంది ఆ బాధ తీవ్రత ఎంతో... దాదాపు 22 మంది చనిపోయిన ఈ దుర్ఘటనలో బాధితులుగా ప్రజలే మిగిలిపోయారు తప్ప బాధ్యత వహించని గత పాలకులు నేటి పాలకుల పనితీరును మనం ఎలా సంబోధించాలి... ఉచిత పథకాలకు అలవాటు పడిన మహిళలు ఎడాపెడ మూకుమ్మడిగా బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారే కానీ ఎందుకు ఉచిత ప్రయాణం పెట్టారో ఎవరు మాట్లాడరు పెదవి విప్పరు. సంక్షేమ పథకాలకు అలవాటు పడిన సమాజం రాను రాను ఇలాంటి దుర్ఘటనలు ఇంకెన్ని చూడాలి ఇంకా ఎంతమంది కుటుంబాల్లో గర్భశోకాన్ని మిగిల్చాలో తలుచుకుంటేనే భయం వేస్తోంది... సభ్య సమాజమా ఈసారి స్థానిక ఎలక్షన్లు వస్తున్న నేపథ్యంలో ఒక్కసారి ఇలాంటి ఘటనలను గుర్తు తెచ్చుకొని నిజాయితీగా ఓటు వేద్దాం... ఉచిత పథకాలను అందిస్తున్న ఆయా రాజకీయ పార్టీలను తరిమికొడదాం... పండించిన పంటకి గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్య చేసుకుంటుంటే ఉచిత పథకాలకు జనాలు ఆశపడి తప్పుదోవ పడుతున్నారు... తెలంగాణ రాష్ట్రం ఆత్మబలిదానాలతో వచ్చింది. ఇలాంటి త్యాగాల నేలమీద ఇలాంటి గోరాలు జరుగుతుంటే చూస్తూ ఊరుకుందామా... నిలదీసి గత పాలకులను నాయకులను రాజకీయ పార్టీలను కడిగి పారేద్దామా? ఆలోచించండి ఇకనైనా నీతిగా ఓటు వేసే విధానానికి శ్రీకారం చుడదాం...



**కడారి శ్రీనివాస్**
జయభేరి సీనియర్ జర్నలిస్ట్,
98489 62799
కవి రచయిత, గాయకుడు,
తెలంగాణ ఉద్యమకారుడు,
గిడుగు రామ్మూర్తి అవార్డు గ్రహీత

# జీవన్ముక్తుడు అంటే ఏమిటి..?

జయభేరి ఆధ్యాత్మిక శీర్షిక





**Dr. హరి హర నాద రాజు**
శంబాలా 360 సోలుషన్స్
9177 445 591
www.shambala360solutions.com

మోక్షసుఖం,ముక్తిసుఖం,ఆత్మసుఖం అనుభవంలోకి ఎప్పుడు మనం ప్రవేశించాలి. హృదయంలో ఉన్న నిజం గురించి ఎలా చెప్పాలంటే... సాఫ్ట్ గా చెప్పాలి, స్వీట్ గా చెప్పాలి. మన హృదయంలోని నిజతత్వం మీకు ఎవరికైనా అనుభవంలో ఉంటే, దాని గురించి తియ్యగా చెప్పాలి కానీ, చేదుగా చెప్పకూడదు. అది నిజమైనా చేదు చేదుగా చెప్పకూడదు. గోడకి మేకు కొట్టినట్టు, హృదయంలో ఎవరి మనస్సయితే ఫిక్స్ అయిపోయి ఉందో, వాడు కొంతకాలానికి జీవన్ముక్తుడు అవుతాడు. జీవన్ముక్తుడు అంటే ఏమిటి? నీ ముక్కులో గాలి తిరుగుతున్నప్పుడే, ఈ శరీరం భూమి మీద తిరుగుతున్నప్పుడే మోక్షసుఖం, ముక్తి సుఖం, ఆత్మసుఖం అనుభవంలోకి వస్తుంది. అది అమృతానుభవం. అప్పుడు ఇంక పునర్జన్మ ఉండదు. ఇప్పుడు మనందరం చేసే పని ఏమిటి? మనకు ఎవరైనా అరటి పండు ఇచ్చారనుకోండి... అరటిపండు గుజ్జు తీసి బయట పడేస్తున్నాం, తొక్కలు మాత్రం చేతిలో పెట్టుకొని తింటున్నాం. అంటే లోపల గుజ్జు తిని తొక్కలు బయటపడేయాలి. మనం తొక్కతిని గుజ్జు బయటపడేస్తున్నాం. అది మనం చేసే పని. సాధన చెయ్యటం మంచిదే... ఎంతకాలం చెయ్యాలి అంటే... శంభాల మాత చెపుతున్నారు... అన్ని వాసనలు, అన్ని సందేహాలు నశించేవరకు సాధన అవసరమే! మందు ఎంతకాలం వాడాలి? శరీరంలో ఉన్న రోగం తగ్గేవరకు వాడాలి. సాధన ఎంతకాలం అవసరం? నీ వాసన వేరుతో సహా నశించేవరకు, నీ సందేహాలన్నీ వేరుతో సహా నిర్మూలం అయ్యేవరకు నీ ప్రయత్నం నువ్వు చేస్తూ ఉండవలసిందే! నీ మనస్సుని నువ్వు నమ్మడానికి వీలులేదు. మూల తలంపు దాని మూలంలో నశించాలంటే... నీ సాధన ఒక్కటే సరిపోదు. సధన అవసరం. కానీ సాధన ఒక్కటీ సరిపోదు. శంభాల మాత, గురువనుగ్రహం కూడా ఉండాలి. శంభాల మాతని నేను పట్టుకున్నప్పటి కంటే, అమ్మ నన్ను పట్టుకున్నప్పుడే బాగుండేవాడిని. నా అంతట నేను ప్రయత్నం చేసి, ప్రయత్నం చేసి అమ్మ అంటిపెట్టుకున్నప్పటికంటే, అమ్మ సహజంగా నా హృదయంలోకి వచ్చినప్పుడు చాలా బాగుండేది, నాకు ఆనందంగా ఉండేది, మనసు చల్లగా ఉండేది అన్నారు. మన కృషి మనం మానకుండా ఉంటే, మన బుద్ధిలో ఆ విశ్వాసం విడిచిపెట్టకుండా ఉంటే, అనుగ్రహం ఏదో ఒకరోజున వస్తుంది. వస్తుందో, రాదో అని సందేహం అవసరం లేదు. శంభాల మాత స్వరూపమే అనుగ్రహం !

# యాదగిరి కొండపైన పెరిగిన దోపిడీ.. పత్తాలేని ఈవో

- ఏసీబీకి చిక్కిన ఈఈపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలి
- ఇష్టారాజ్యంగా ధరలు పెంచిన టెండరుదారులు
- ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య



జయభేరి, యాదగిరిగుట్ట, నవంబర్ 03:

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాపాడండి అంటూ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య వేడుకున్నారు. సోమవారం మీడియాతో మాట్లాడారు. కొండపైన మూడు నెలల కాలంలోనే ముగ్గురు ఈవోలు మారడం..ఇంచార్జి ఈవో అందుబాటులో ఉండకపోవడంతో కొండపైన దోపిడి పెరిగిందని ఆవేదన చెందారు. తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ రూ.1300 కోట్లతో స్వామివారి ఆలయాన్ని ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దితే, కాంగ్రెస్ పాలనలో ఆలయం పూర్తిగా దోపిడికి గురవుతుందన్నారు. కేసీఆర్ ఆలోచనకు చిన్నంగా కొండపైన వ్యవహారం కొనసాగుతుందన్నారు. యాదగిరిగుట్ట మండల పరిధిలోని వంగపల్లి గ్రామంలో మీడియాతో కర్రె వెంకటయ్య మాట్లాడుతూ.. ఇటీవల రూ. 1.90 లక్షల లంచాన్ని తీసుకుంటుండగా ఏసీబీకి చిక్కిన దేవస్థాన ఈఈ రామారావుపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలని తెలిపారు. కొండపైన జరిగే ప్రతి కాంట్రాక్టులో ఆలయ అధికారులకు ముట్టజెప్పకుంటే బిల్లులు మంజూరయ్యే పరిస్థితి లేదన్నారు. టెండరుదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అడ్డగోలుగా ధరలు పెంచి భక్తులను హింసిస్తున్నారని తెలిపారు.

యాదగిరిగుట్ట దేవస్థానం కార్యనిర్వహణాధికారి, డీఈవో అందుబాటులో లేకపోవడంతో పాటు కిందిస్థాయి అధికారులు తమకుతోచిన విధంగా పనులు సాగించడంతో కొండపైకి భక్తులరావాలంటే భయపడే పరిస్థితి వచ్చిందన్నారు. యాదగిరిగుట్ట దేవస్థానం రూల్స్ ప్రకారం వసూళ్లు చేయాల్సిన టెండరుదారులు రూ.100 కొబ్బరికాయలను విక్రయించడం దారుణమన్నారు. కొబ్బరికాయ కొట్టె ప్రాంతంలో భక్తుల వద్ద బలవంతంగా డబ్బులు వసూళ్లు చేస్తుంటే అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కొండపైన టెండర్ వేయాల్సిన స్వామి, అమ్మవార్ల వస్త్రాల విక్రయశాల ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆదేశాలతో తిరిగి వారికే అప్పగించి, ఆలయ ఆదాయానికి గండి కొడుతున్నారని తెలిపారు. ఇటీవల ప్రసాద విక్రయశాలలోని యంత్రాలకు సంబంధించిన గుత్తేదారుడి వద్ద రూ.1.90 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ దేవస్థాన ఈఈ రామారావుపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని అన్నారు.
వందల ఎకరాలు భూములు, రూ. కోట్ల విలువ చేసే విల్లాస్ తో పాటు తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ఆయనకు ఉన్న ఆస్తులు ఎలా వచ్చాయో ఏసీబీ విచారణ చేపట్టాలన్నారు. ఆయనతో పాటు యాదగిరిగుట్ట దేవస్థానంలోని ఎంతో మంది ఏఈవోలకు సైతం విలువైన భూములు, ఆస్తులున్నాయంటూ యాదగిరిగుట్ట పట్టణంలో చర్చ జరుగుతుందని, వీరిపైన సైతం ఏసీబీ దాడులు జరిపి విచారణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ గడ్డమీది రవీందర్ గౌడ్, యాదగిరిగుట్ట పిఏసీఎస్ ఛైర్మెన్ ఇమ్మడి రామి రెడ్డి, బిఆర్ఎస్ నేతలు ఆవుల సాయి, కొడె మహేందర్, పుల్లెపాక అశోక్, రేపాక స్వామి, రాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని భువనగిరి జిల్లా కలెక్టర్ కు వినతి

జయభేరి, యాదగిరిగుట్ట, నవంబర్ 03:

యాదగిరిగుట్ట మండల పరిధిలోని కంటంగూడెం గ్రామంలో రేషన్ షాపును ఏర్పాటు చేసి నిత్యావసర వస్తువులు అందించాలని గ్రామ ప్రజలు కోరారు. సోమవారం ప్రజావాణిలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావుకి కలిసి తమ కంటంగూడెం గ్రామంలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమాచార హక్కు కార్యకర్త ముదా మల్లేశం మాట్లాడుతూ.. కంటంగూడెం గ్రామస్తులు సాధువెల్లికి వెళ్లి రేషన్ సరుకులు తీసుకోవాలంటే ఇబ్బందులు పడుతున్నారని, దివ్యాంగులు,వృద్ధులు, మహిళలు వెళ్లలేక సరుకులు తెచ్చుకోలేని పరిస్థితి ఉందని తెలిపారు. కంటంగూడెం గ్రామస్తుల వినతిని పరిగణనలోకి తీసుకొని వెంటనే కంటంగూడెం గ్రామంలో రేషన్ దుకాణం ఏర్పాటు చేసి సరుకులు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో RTI సామాజిక కార్యకర్తలు ఎన్.ఉమామహేశ్వర్, జాలిగం శ్రీకాంత్, N నర్సింహ్మ,కొండ ప్రభాకర్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు కంటంగూడెం గ్రామస్థులు T.పాండు, Ch.రఘురాములు, జి సత్తయ్య, T.హరినాధ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కుప్పలకు టార్పాలిన్ కప్పాలి

- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు



జయభేరి, యాదగిరిగుట్ట, నవంబర్ 03 :

ధాన్యం తడిసిపోకుండా కుప్పలకు తార్పాలిన్ కప్పి జాగ్రత్తపడాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు సోమవారం రైతులకు సూచించారు. యాదగిరిగుట్ట మండలంలోని చొల్లేరు గ్రామంలో ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు ఆకస్మిక తనిఖీ చేశారు. వాతావరణంలో మార్పులు వల్ల అకాల వర్షాలుతో రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యం కుప్పలకు టార్పాలిన్ లతో కప్పి భద్రపర్చుకోవాలి అని రైతులకు సూచించారు. తేమశాతం కూడా రోజు ఉదయం,సాయంత్రం చూస్తూ తేమశాతం వస్తే రాత్రి సమయంలో కూడా కాంటా చేయాలి అని నిర్వాహకులకు ఆదేశించారు. ధాన్యం కొనుగోలు తీరు తెన్నుల గురించి... ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని కూడా కలెక్టర్. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు నేరుగా అడిగి తెలుసుకున్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి



జయభేరి, పరకాల, నవంబర్ 03:

సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిసిఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని, మద్దతు ధరను పొందాలని అన్నారు. 8 నుండి 12 శాతం వరకు తేమ శాతం ఉండడం వలన రైతులు నష్టపోతున్నారని 20 శాతం తేమ ఉండే విధంగా కొనుగోలు చేయాలన్నారు. ప్రతి ఎకరాకి 7 క్వింటాళ్లు కొనుగోలు చేయాలనే నిబంధన కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసి, 12 క్వింటాలు కొనుగోలు చేసేలా రైతుకు సహకరించాలన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన ప్రతి ఒక్కరికి నష్ట పరిహారం అందించేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, అధికారులు వెంటనే సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందించేలా సహకరించాలని అధికారులను కోరారు. అంతకుముందు కనీస మద్దతు ధర పోస్టర్ ను ఆవిష్కరించారు.

## సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియం అభివృద్ధికి 10 కోట్ల నిధులు మంజూరు

- జిఓ విడుదల చేసిన ప్రభుత్వం

జయభేరి, సంగారెడ్డి, నవంబర్ 3:

సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియం అభివృద్ధి కొరకు 10 కోట్లు నిధులు మంజూరు కు జిఓ విడుదల చేసిన ప్రభుత్వం క్రీడల అభివృద్ధి కొరకు ఇండోర్ స్టేడియం లో సైనాథటిక్ కోర్టులు బాస్కెట్ బాల్ వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖో ఖో, కబ్బడి,హాండ్ బాల్ , అధునాతన హంగులతో ఇండోర్ స్టేడియం మరియు వాకింగ్ ట్రాక్, లైటింగ్ అథ్లెటిక్ కోర్ట్ వివిధ క్రీడల అభివృద్ధి అంబేద్కర్ స్టేడియం లో జరుగుతుందని తెలిపిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అడిగిన వెంటనే 10 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన తెలంగాణ మౌలిక సదుపాయాల కల్పన ఛైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి ఇట్టి కార్యక్రమంలో లో జూలకంటి ఆంజనేయులు కూన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

## ఉగ్రవాదం నుంచి కశ్మీర్‌కు విముక్తి

ఉన్నాయని, అవి 'అప్పు, తప్పు, పప్పు' అని విమర్శించారు. పప్పు నిజం మాట్లాడరని, తప్పు నిజం చూడలేరని, అప్పు నిజం వినరని చెప్పారు. ఈ నేతలకు ఎన్డీయే ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి కనపడదు, వినపడదు, దానిపై మాట్లాడరని సైటర్లు వేశారు. బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దర్భంగాలో సోమవారంనాడు జరిగిన సభలో యోగి మాట్లాడారు. కాంగ్రెస్ మద్దతుతో ఆర్జేడీ పాలన సాగించినప్పుడు పేదలను పట్టించుకోలేదని, రేషన్, ప్రభుత్వ స్కీములు దక్కనీయలేదని అన్నారు. 2005కు ముందు కాంగ్రెస్, ఆర్జేడీ పాలనలో పేద ప్రజలు జబ్బు పడితే కనీస వైద్య సౌకర్యాలు లేక ప్రాణాలు కోల్పోయే వారని తెలిపారు. కాంగ్రెస్ విధానాల వల్లే కశ్మీర్ వివాదాస్పద ప్రాంతమైందని, ఈరోజు ప్రధాని మోదీ, అమిత్‌షాలు ఉగ్రవాదం నుంచి కశ్మీర్‌కు విముక్తి కలిగించారని చెప్పారు. హిందువులు కశ్మీర్‌ను విడిచివెళ్లడానికి కాంగ్రెస్ చేసిన పాపమే కారణమని 27 ఏళ్ల తర్వాత కశ్మీర్ వెళ్లిన ఒక నటుడు చెప్పినట్టు తాను విన్నానని, ఇప్పుడు మిథిల, బిహార్ ప్రజలు అక్కడ ప్రశాంతంగా జీవిస్తున్నారని యోగి చెప్పారు. విపక్ష పార్టీలు రాముడికి వ్యతిరేకులని, హిందూ విశ్వాసాలను గౌరవించరని తప్పుపట్టారు. రాముడు, జానకి మాత ఉనికినే కాంగ్రెస్ ప్రశ్నించిందని, దీనిపై సుప్రీంకోర్టులో అఫిడవిట్ కూడా దాఖలు చేశారని చెప్పారు. ఆర్జేడీ హయాంలో బిహార్‌లో 70 మందికి పైగా ఊచకపోతకు గురయ్యారని, కులాలపై కులాలను ఉసిగొల్పడం, వర్తకుల్లో అభద్రతాభావం నెలకొల్పడం, తుపాకులు, పిస్తోళ్లు చూపించి శాంతి భద్రతలను ధ్వంసం చేయడం వంటివి చోటుచేసుకున్నాయని చెప్పారు. కుల ప్రాతిపదికపై ప్రజలను విడకొట్టి జాతీయ భద్రతను బలహీనపరచడమే ఈ పార్టీల లక్ష్యమని విమర్శించారు.

## పీకేకు కింగ్ మేకర్ ఆశలు

పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేపాయి. ఆయన తాజా ఇంటర్వ్యూలో "మా పార్టీకి 150 కంటే ఎక్కువ సీట్లు వచ్చే అవకాశం ఉంది, కానీ ప్రజలు తిరస్కరిస్తే 10కి పరిమితం కావొచ్చు" అని పేర్కొన్నారు. ఈ స్పష్టత ఆయన ధీమా, అలాగే వాస్తవ స్పృహను సూచించింది. ఎన్నికలలో తాను ఎన్ని సీట్లు గెలుస్తారని అంచనా వేస్తున్నారని ప్రశ్నించగా, కిశోర్ సమాధానం రాజకీయ వ్యూహకర్తగా చెప్పారు. "జనసామాన్యుడు దీర్ఘకాల రాజకీయ నిరాశలో ఉన్నాడు. కొత్త ప్రత్యామ్నాయం గుర్తించడానికి విశ్వాసం అవసరం. జన్సురాజ్ ప్రజలలో అంచెలంచెలుగా నమ్మకం పెంచుకుంటోంది" అని ఆయన స్పష్టం చేశారు. అలాగే తన స్వీయ పోటీపై మాట్లాడుతూ, "నేనం ఎక్స్ ఫ్యాక్టర్ కాదు. కర్గాహర్ నుంచి పోటీ చేస్తానని చెప్పిను తప్ప, ఇంకా తేల్చలేదు" అని వ్యాఖ్యానించారు. బిహార్‌లో దశాబ్దాలుగా మహాఘట్‌బంధన్ (ఆర్జేడీ, కాంగ్రెస్ కూటమి), ఎన్డీయే (బీజేపీ ఆధ్వర్యం) కూటముల మధ్యే అధికారం మారుతోంది. కానీ కిశోర్ మాటల్లో "ఇప్పటికే బిహార్ ఓటర్ల మూడవ వంతు ఈ రెండు కూటములను ఇష్టపడడం లేదు" అని తెలిపారు. ఆయన అంచనా ప్రకారం, 160-170 నియోజకవర్గాలలో జన్‌జురాజ్ బలమైన పోటీ ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక పీకే పొత్తుల అంశంపై గట్టి వైఖరిలో ఉన్నారు. "ఎన్నికల ముందు కానీ, తర్వాత కానీ ఎవ్వరితోనూ పొత్తు పెట్టుకోం. ప్రజలు మాకు పూర్తి మద్దతు ఇవ్వకపోయినా, మా పాదయాత్ర, సామాజిక చైతన్య కార్యక్రమాలు కొనసాగుతాయి" అని స్పష్టం చేశారు. అయితే ఒకవేళ అస్పష్ట ఫలితాలు వస్తే, నేతలు పార్టీలు మార్చే పరిస్థితి తలెత్తవచ్చని వ్యాఖ్యానించారు. "అది వారి భయం, దౌర్బల్యం. నేను వారిని ఆపలేను" అని ఆయన వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా రెండు విడతల్లో పోలింగ్ జరగనుంది - నవంబర్ 6, 11 తేదీల్లో. ఓట్ల లెక్కింపు నవంబర్ 14న చేపడతారు. ఫలితాల తర్వాత బిహార్ రాజకీయ పటంలో జన్ సురాజ్ పార్టీ నిజంగా మూడో శక్తిగా ఎదుగుతుందా లేదా అన్నది నిర్ణయాత్మకం కానుంది. ఇదే ప్రశాంత్ కిశోర్‌కు నాయకుడిగా తొలి పెద్ద పరీక్ష.. ఓట్ల ద్వారా ప్రజలు ఆయన కొత్త రాజకీయ ప్రస్థానానికి దారిచూపుతారో లేదో చూడాలి.

## నాచారంలో నడిరోడ్డుపై ఓ వ్యక్తిని కత్తితో పొడిచి.. హత్య

జయభేరి, మేడ్చల్, నవంబర్ 3:

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తిని పొడిచి చంపారు. మల్లాపూర్ లో ఒక వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు కత్తి తో పొడిచి చంపారు. స్థానికుల సమాచారం నాచారం పోలీసులు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వయసు సుమారు 45 సంవత్సరాలు ఉంటుందని అంచనాకు వచ్చారు. నిందితులను పట్టుకుంటామని పోలీసులు వెల్లడించారు.

## గురుకుల విద్యార్థులకు ప్రభుత్వం న్యాయం

- ఇబ్బందులకు గురిచేసిన ప్రిన్సిపాల్ పై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది
- విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం ఏర్పాటు చేస్తాం
- సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాలను సందర్శించిన తెలంగాణ రాష్ట ప్రణాళిక సంఘం బోర్డు వైస్ ఛైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి.



జయభేరి, షాద్ నగర్, నవంబర్ 02 :

రంగా రెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం కమ్మదనం గ్రామ పరిధిలోని నూర్ ఇంజనీరింగ్ కళాశాల భవనంలో కొనసాగుతున్న నాగర్ కర్నూల్ సాంఘిక సంక్షేమశాఖ గురుకుల కళాశాలను తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ ఛైర్మన్ సీఎం ప్రజావాణి ఇన్చార్జ్ డాక్టర్ జి.చిన్నారెడ్డి సందర్శించారు. విద్యార్థులపై కళాశాలలో ప్రిన్సిపల్ శైలజ ప్రవర్తించిన తీరును వివరాలు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రిన్సిపల్ శైలజపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, చదువుతూనే ఉజ్వల భవిష్యత్తు ఉందని ఇంటిగ్రేటెడ్ లాంటి పాఠశాలలను ప్రారంభించి పేద విద్యార్థులకు విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతిరోజు నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం ఆయన చేశారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు ఉన్న తక్షణమే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వసతులు కల్పిస్తుందని ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి అన్ని వసతులను విద్యార్థులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## ఎబివిపి నేరేడుగొమ్ము నగర కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ.. ధర్నా

- పెండింగ్ లో ఉన్న ₹ 8500కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి



జయభేరి, దేవరకొండ :

ఎబివిపి నేరేడు గొమ్ము నగర కమిటీ ఆధ్వర్యంలో కళాశాలల విద్యార్థులతో ర్యాలీ బస్టాండ్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఏబీవీపీ నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన ప్రజల బ్రతుకులు మారడం లేదని గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ మరింత విధ్వంసం చేస్తుందని . పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువు కోసం సంజీవని లాంటి ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లుపొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అని. గత మూడు సంవత్సరాలుగా దాదాపు రూ.8500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నా ఈ ప్రభుత్వం నిమ్మకు నీలెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుంది. రాష్ట్రంలో స్కాలర్షిప్స్, రీయింబర్స్మెంట్ పై ఆధారపడి దాదాపు 15 లక్షల మందికి పైగా విద్యను అభ్యసిస్తున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్స్ ఇవ్వకుండా. ఫీజు రీయింబర్స్ విడుదల చేయకుండా పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టే కుట్ర చేస్తుంది. పేద విద్యార్థులపై ప్రభుత్వ కుట్రలు ఆపి వెంటనే పెండింగ్లో ఉన్న 8500 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ , స్కాలర్షిప్ లను విడుదల చేయాలనీ ఏబివిపి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి,మానస,పూజ,స్వాతి,అఖిల, పగిళ్ల విక్రం, ఐత రాజు కొండల్, భూష రాజు రాకేష్, అరవింద, చందు, వంశీ పాల్గొన్నారు.

## లఘుచిత్రోత్సవం లోగోను ఆవిష్కరించిన గవర్నర్

జయభేరి, హైదరాబాద్, నవంబర్ 3:



ఈ సంవత్సరం డిశంబరు 19 వ తేదీ నుండి 21వ తేదీ వరకూ ప్రసాద్ ఐమాక్స్‌లో జరగనున్న తొలి హైదరాబాద్ అంతర్జాతీయ లఘు చిత్రోత్సవం లోగోను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ సోమవారం నాడు గవర్నర్ దర్బార్ హాలులో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ అంతర్జాతీయ లఘుచిత్రోత్సవం ఛీఫ్ పాట్రన్ జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ సినీ దర్శకులు సి ఉమా మహేశ్వర రావు, లఘు చిత్రోత్సవ నిర్వాహకులు దాదా సాహెబ్ ఫాల్కే స్కూల్ ఆఫ్ ఫిలిం స్టడీస్ ప్రిన్సిపల్ నందన్ బాబు, తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ కార్యనిర్వహక అధికారి ప్రియాంకలు పాల్గొన్నారు. ఈ దర్భంగా గవర్నర్ మాట్లాడుతూ లఘుచిత్రాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశవ్యాప్తంగా పలు చలనచిత్రోత్సవాలు జరుగుతున్నా ఈ స్థాయిలో అంతర్జాతీయ లఘు చిత్రోత్సవం నిర్వహించబూనుకోవటం పట్ల గవర్నర్ నిర్వాహకులను అభినందించారు. హైదరాబాద్ సంస్కృతీ సాంప్రదాయాలకు ఈ లోగో దర్పణం పడుతోందని ఆయన ప్రశంసించారు. భారతీయ చలన చిత్ర పరిశ్రమలో హైదరాబాద్‌కు విశేషమైన స్తానం ఉందని, ఈ లఘు చిత్రోత్సవాల ద్వారా నగరం కొత్తదనాన్ని సంతరించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యల గురించిన ప్రాధమిక అవగాహన కల్పించేందుకు లఘుచిత్రాలు కీలకమైన సాధనంగా మారాలని గవర్నర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ చలనచిత్ర అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ దేశంలో ఈ స్థాయిలో లఘుచిత్రాలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రత్యేకంగా మూడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహించటం ఇదే మొదటిసారని, రానున్న కాలంలో హైదరాబాద్‌ను అంతర్జాతీయ చలనచిత్ర యవనికలో ఓ ప్రాధాన్యత కలిగిన కేంద్రంగా అభివృద్ధి చేయటానికి ఈ లఘుచిత్రోత్సవాలు ఉపయోగపడతాయని అన్నారు. రానున్న కాలంలో భారదేశంలోనే హైదరాబాద్‌ను చలనచిత్ర హబ్‌గా అభివృద్ధి చేసేందుకు చలన చిత్ర అభివృద్ధి సంస్థ నిర్విరామంగా కృషి చేస్తోందని, దేశంలోనే అత్యధిక సంఖ్యలో ఫిలిం స్క్రీన్‌లు హైదరాబాద్‌లోనే ఉన్నాయని ఆమె అన్నారు. ఈ అంతర్జాతీయ లఘుచిత్రోత్సవాల నిర్వహణలో తెలంగాణ చిలన చిత్ర అభివృద్ధి సంస్థ ప్రధాన భాగస్వామిగా ఉండటం ఎంతో సంతోషించదగ్గ విషయమని, ఈ ఉత్సవాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. లఘుచిత్రోత్సవం ఛీఫ్ పాట్రెన్ సి ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ, డిశంబరు 19 నుండి 21 మధ్య నిర్వహించబోతున్న ఈ లఘు చిత్రోత్సవాలు ఆధునిక ప్రపంచ సంస్కృతితో తెలంగాణ సంస్కృతి పెనవేసుకోవడానికి ఓ వేదికగా ఉంటుందనీ, తెలంగాణ రాష్ట్రంలో విస్తృతంగా సాంస్కృతిక ఉత్పత్తులు, లఘుచిత్రాలు నిర్మించే యువతకు ఈ ఉత్సవాలు అద్భుతమైన అవకాశాలను కల్పించనున్నాయని, ఈ సందర్భంగా సినీ రంగ నిపుణులతో జరిగే ప్యానెల్ చర్చల్లో చలన చిత్ర కౌశలానికి సంబంధించిన ఎన్నో విషయాలు చర్చించనున్నట్లు ఉమా మహేశ్వరరావు తెలిపారు.

# రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**జయభేరి, వేములవాడ :**

వేములవాడ, కోనరావుపేట మండలాల్లో మూడు సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం. రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ అర్బన్ మండలం నాంపల్లిలోని లక్ష్మీ నరసింహ కాటన్ ఇండస్ట్రీస్, సంకేపల్లిలోని లక్ష్మీ ఇండస్ట్రీస్, కోనరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో శ్రీ కావేరి కాటన్ ఇండస్ట్రీస్ సీసీఐ కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. జిల్లాలోని పత్తి రైతులకు ఇబ్బందులు కలుగకుండా, మద్దతు ధర వచ్చేలా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో మాట్లాడడంతో స్థానికంగా సీసీఐ కొనుగోలు కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు. జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో ఐదు జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, వేములవాడ పరిధిలో రెండు, కోనరావుపేట మండలంలో ఒకటి, ఇల్లంత కుంట మండలంలో రెండు ఉన్నాయని తెలిపారు. రైతులు తమ సమీపంలోని ఆయా సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించి మద్దతు పొందాలని పిలుపునిచ్చారు.పత్తి నాణ్యత ఆధారంగా క్వింటాలుకు రూ. 7689 నుంచి 8110 మద్దతు ధర ఉందని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని, వారి సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. 20 నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. లక్ష కోట్లకు పైగా రైతు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు వెచ్చించిందని వెల్లడించారు. 20 వేల కోట్లకు పైగా రుణమాఫీ రైతులకు చేసిందని తెలిపారు. సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాలకు అదనంగా రూపాయల 500 అందజేస్తుందని వివరించారు. ఇప్పటికే జిల్లాలోని ఆయా మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు దాన్యం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోళ్లు చేయాలని సూచించారు.

ఈ ప్రాంత సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు నిధులు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలోని కాలువలు ఇతర పనులు పూర్తి చేసేందుకు దాదాపు 300 కోట్లు పైగా ప్రజా ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధికి సీఎం శంకుస్థాపన చేశారని, పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఈ ఏడాది 46 వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారని, జిల్లాలో 5 లక్షలకు పైగా క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. కపాస్ కిసాన్ లో రైతులు స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. సీసీఐ, మార్కెటింగ్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో రైతులకు వసతులు కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్లు రొండి రాజు, కచ్చకాయల ఎల్లయ్య, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రకాష్, సీసీఐ సీపీఓ రఘురామ్ తహసీల్దార్లు విజయ్ ప్రకాశ్ రావు, వరలక్ష్మీ, ఎంపీడీఓలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మొదటి సెమిస్టర్ పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్ విడుదల

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), దేవరకొండలో మొదటి సెమిస్టర్ పరీక్షలకు సంబంధించిన పరీక్షల షెడ్యూల్ ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి ఆధ్వర్యంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జి. లింగారెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ సి.లింగమయ్య, ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ కె. పృథు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతరులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాల్మీక పూజ (పుట్ట)



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శివునికి సామూహిక అభిషేకాలు వాల్మీక పూజ (పుట్ట) కాల సర్ప దోషం, నాగదోషం, సంతాన దోషం ఉన్నవారికి ఈ పూజలు చేస్తే అవన్నీ పోతాయని ఆలయ ప్రధాన అర్చకులు వారి శిష్య బృందం చే పుట్టను స్వయంగా పుట్ట వెలసి దానిలో పాము వచ్చే విధంగా అందంగా తయారు చేసినారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి కొత్త సుబ్బారావు ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యురాలు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ పెన్షనర్స్ భవన నిర్మాణ నిధికి విరాళం




**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ మొదటి అంతస్తు భవన నిర్మాణ నిధికి మద్దెల యాదగిరి రిటైర్డ్ హెల్త్ జరిగిన కార్యవర్గ సమావేశం నందు వారి కూతురు కోశాధికారి, సహా అధ్యక్షులు పంగనూరు లింగయ్య, గంగిడి దామోదర్ రెడ్డి లకు చెక్కు రూపముగా రూ. 10,116 అందజేసినారు. ఈ సందర్భంగా సహా అధ్యక్షులు మాట్లాడుతూ సేవాసదనం నిర్మాణ నిధికి దాతల ఆర్థిక సహకారం వెలకట్టలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, పెద్దులు,లక్ష్మణచారి తదితరులు పాల్గొన్నారు.


## హరీష్ రావు తండ్రి మృతికి సంతాపం



**జయభేరి, చందంపేట :**

మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు మృతి పట్ల చందంపేట మాజీ జెడ్పిటిసి ముఖ్య సలహాదారులు రామావత్ మోహన్ కృష్ణ సంతాపం వ్యక్తం చేసినారు. సోమవారం కీర్తిశేషులు సత్యనారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేసినారు.

## హరీష్ రావుని పరామర్శించిన చల్లా



**జయభేరి, పరకాల, నవంబర్ 03:**

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ ఇటీవలే మృతిచెందగా హైదరాబాద్ లోని వారి స్వగృహంలో వారిని పరామర్శించి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలి

- పంట సాగుకు సర్కారు సాయం
- ఆయిల్ ఫామ్ సాగు రైతు సంపాదన స్థాయిని పెంచుతుంది
- వడ్లమూడి దుర్గాప్రసాద్, పిఏసిఎస్ చైర్మన్






**జయభేరి, గార్ల, నవంబర్ 3:**

మండలంలో ఆయిల్ ఫామ్ పంట సాగు చేయడానికి ఆసక్తి కలిగి ఉన్న రైతులకు 100శాతం రాయితీపై ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ తెలిపారు.సోమవారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ, రైతులు ఆయిల్ ఫామ్ సాగులో మెలకువలు పాటించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించి మంచి లాభాలు పొందాలన్నారు.వరి,పత్తి పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ సాగుకు అనుకూలమైన వాతావరణ పరిస్థితులు ఉన్నాయని అన్నారు.ఆయిల్ ఫామ్ పంట దిగుబడి వచ్చేంతవరకు అంతర పంటల సాగుతో రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు.ఆయిల్ ఫామ్ పంట సాగు రైతులకు మిగతా పంటల కంటే ఎక్కువ ఆదాయం వస్తుందని తెలిపారు.5 ఎకరాల లోపు ఉన్న చిన్న రైతులకు 100శాతం, ఐదు ఎకరాల పైన ఉన్న పేద రైతులకు 90శాతం రాయితీలు,60 మొక్కలకు డ్రిప్పులకు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు.ఒక ఎకరానికి ఇతర ఖర్చుల కింద సంవత్సరానికి రు.4200 రూపాయలు చొప్పున నాలుగు సంవత్సరాలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు.ఆయిల్ ఫామ్ సాగు చేయడం వలన కోతుల బెడద ఉండదని, చీడపీడలు,రోగాలు ఉండవని, అకాల వర్షాలకు గురికాకుండా ఈ పంట పండుతుందని రైతులు ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయడానికి ఆసక్తి చూపాలని కోరారు.



## నష్టపోయిన మిర్చి పంట రైతును ఆదుకోవాలి

**జయభేరి, డిండి :**

డిండి మండలం శాంతి గూడెంలో తోట చరణ్ రైతు ఎకరం భూమిలో మిర్చి పంట కొరకు లక్షన్నర వరకు పెట్టుబడి పెట్టి వర్షాలు ఎక్కువగా కురవడం వలన నీళ్లు నిలబడడం వల్ల పొలం మొత్తం అంతా జాలు పట్టి మొత్తం చనిపోయింది. కావున ప్రభుత్వం మమ్మల్ని ఆదుకొని నష్ట పరిహారం ఇప్పించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## అప్పుల బాధ తట్టుకోలేక వ్యక్తి ఆత్మహత్య

**జయభేరి, గుడిపల్లి :**

గుడిపల్లి మండలం భీమనపల్లి గ్రామంలో విషాదం నెలకొంది నాంపల్లి వెంకన్న(40) మృతిచెందారు. కుటుంబ ఆర్థిక ఇబ్బందులు, అప్పుల భారం కారణంగా తీవ్ర మనోవేదనకు గురైన ఆయన, సమస్యలను తట్టుకోలేక మృతి చెందినట్టు సమాచారం. వెంకన్న గ్రామంలో అందరితో అన్యోన్యంగా, సహాయక భావంతో మెలిగే వ్యక్తిగా పేరుపొందారు. ఎవరైనా ఇబ్బందిలో ఉన్నా ముందుండి తోడ్పడే మనసున్న వ్యక్తిగా ఆయనను గ్రామస్థులు గుర్తుచేసుకుంటున్నారు. ఆయన ఆకస్మిక మరణం గ్రామమంతా విషాదంలో ముంచేసింది. ఈ సంఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రభుత్వం వారి కుటుంబానికి సహాయం అందించాలనీ కోరారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# అంత కాన్ఫిడెన్స్ ఎందుకో

**జయభేరి, విజయవాడ, నవంబర్ 3:**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాలా కాన్ఫిడెన్స్ తో ఉన్నారు. కూటమితో మరికొన్నేళ్ల పాటు తమకు తిరుగులేని విజయం దక్కుతుందని ఆయన భావిస్తున్నారు. అందుకే చంద్రబాబు పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో టీడీపీ ఇక ఎప్పుడూ ప్రతిపక్షంలో ఉండదని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎవరికైనా ఇలాంటి ఆలోచనలు రావడం సహజం. ఆ మాత్రం కాన్ఫిడెన్స్ ఉండటంలో తప్పులేదు. అలాగని అతి విశ్వాసానికి పోతే గెలిపించేది ప్రజలు అని గుర్తుంచుకోవాలన్నది అందరూ గమనించుకోవాలి. గత ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ కూడా వైసీపీ ముప్ఫయి ఏళ్ల పాటు అధికారంలో కానసాగుతుందని చెప్పారు. మొన్నటి ఎన్నికలలో ఏమైంది దేశంలో ఎక్కడ చూసినా... కేవలం ఆంధ్రప్రదేశ్ రాజకీయాలే కాదు.. పొరుగున ఉన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా అదే ధీమాతో ఉన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తనను ప్రజలు శాశ్వతంగా తననే ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారని భావించారు. పదేళ్ల తర్వాత ఫాం హౌస్ కు పరిమితం చేశారు. ఇక ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఐదు సార్లు ముఖ్యమంత్రిగా గెలిచినా సరే.. చివరకు మొన్నటి ఎన్నికల్లో ఆయనను ఇంటికి పంపారు. ఇలాంటి ఉదాహరణలు దేశంలో ఎన్నో ఉన్నాయి. ప్రతిపక్షంలో ఉండదని చంద్రబాబు అనడం నేతల్లోనూ, క్యాడర్ లోనూ ఆయన ఉత్సాహంతో పాటు జోష్ పెంచేందుకే అయినా ఎవరూ రాజకీయాల్లో అధికారంలో ఉండటం శాశ్వతంగా ఉండదని దేశంలోనే అనేక రాష్ట్రాల్లో చూసిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రస్తుతం ఏర్పడిన తర్వాత అంతా బాగుందని అనుకుంటే పరవా లేదు కానీ.. పూర్తిగా తమకు అనుకూలంగా ఉందని భావించడం మాత్రం చంద్రబాబు అతి విశ్వాసానికి నిదర్శనమనే చెప్పాలి. కూటమి అనేది కలిసి ఉండొచ్చు. ఉండకపోవచ్చు. అలాగే కూటమిలో ఉన్న పార్టీలపై జనాలకు మొహం మొత్తే అవకాశం కూడా ఉంది. చంద్రబాబు యాభై ఏళ్ల రాజకీయ అనుభవంతో ఆయన ఇక ప్రతిపక్షంలో ఉండదని చెప్పడాన్ని మాత్రం పార్టీ నేతలే నవ్వుకుంటున్నారు. అధికారం ఎవరికీ శాశ్వతమని భావిస్తే అదే ఓటమికి ప్రధాన కారణమవుతుందని కూడా అనేక విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఆల్ ఈజ్ వెల్ అనుకున్న వారంతా రాజకీయాల్లో కనుమరుగైన విషయాన్ని కూడా ఈ సందర్భంగా కొందరు గుర్తు చేస్తున్నారు.

## బైయర్స్ మార్కెట్ విజయవాడ రియల్ ఎస్టేట్

**జయభేరి, విజయవాడ, నవంబర్ 3:**

కృష్ణా నది ఒడ్డున ప్రశాంతంగా ఉండే విజయవాడ, ఆంధ్రప్రదేశ్ వాణిజ్యరాజధాని. ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ సెక్టార్ 2025లో విశాఖపట్నం, గుంటూరు తర్వాత మూడో స్థానంలో నిలుస్తోంది విజయవాడ. రెంటల్ మార్కెట్ లో హై డిమాండ్ చూపిస్తోంది. ఇళ్లు,స్థలాల ధరలు హైదరాబాద్ తో పోలిస్తే 3040% తక్కువ ఉంటాయి. కానీ రెంటల్స్ ఇతర నగరాలతో సమానం.పెనమలూరు వైపు 3 సంవత్సరాల్లో 65శాతం పెరుగుదల కనిపించింది. నివాసాలకు ఈ ప్రాంతం చాలా ఉత్తమంగా ఉంటుంది. కంకిపాడులో 30.8 శాతం పెరుగుదల కనిపించింది. ఇది కమర్షియల్ పెట్టుబడులకు అనుకూలం. బెంజ్ సర్కిల్, గన్నవరం, మంగళగిరి ప్రైమ్ లొకేషన్లుగా మారాయి. అపార్ట్‌మెంట్లు, కమర్షియల్ ప్రాపర్టీలకు కేంద్రంగా ఉన్నాయి. ఉండవల్లి, తాడేపల్లిలో విల్లాలకు డిమాండ్ పెరిగింది.ప్రస్తుతం అపార్టుమెంట్లలో ఎస్ఎఫ్టీకి రూ. 4,000 నుంచి రూ. 6,000 వరకూ అమ్ముతున్నారు. ప్రదేశాన్ని బట్టి. పెరుగుతోంది. గన్నరవం వైపు అయితే ఏడు వేల వరకూ చెబుతున్నారు. విల్లాల్లో రూ.ఎనిమిది వేల వరకూ ఎస్ఎఫ్టీ పలుకుతున్నాయి. ఏడాది పదిహేను శాతం వరకూ ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. కంకిపాడులో కమర్షియల్ కాబట్టి ధరలు ఎక్కువగా ఉన్నాయి. ఎస్ఎఫ్టీ ఏడు వేల వరకూ చెబుతున్నారు.2025లో విజయవాడ రియల్ ఎస్టేట్ 'బైయర్స్ మార్కెట్'గా మారి, హై ROI (1015%) అందిస్తోంది. అమరావతి బ్యాకప్ తో ఇది దక్షిణ భారతదేశంలో టాప్ డెస్టినేషన్ అవుతుందని అంచనా.

## గాలికుంటు వ్యాధి టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**జయభేరి, తుర్కపల్లి, నవంబర్ 03 :**

గాలికుంటు వ్యాధి టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని దత్తాయ పల్లి పశు వైద్యాధికారి డాక్టర్ జి.రామారావు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రాఘవేందర్, షంషుద్దీన్, పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని సన్మానించిన సిపిఐ నాయకులు



**జయభేరి, గార్ల, నవంబర్ 3:**

గార్ల రక్షక భట నిలయంలో నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన బి.సాయికుమార్ ను సీపీఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి, శాలువాతో సన్మానించారు. అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ, మండలంలో శాంతి భద్రతలను కాపాడేందుకు సిపిఐ పార్టీ తరపున అన్ని రకాలుగా పోలీసు శాఖ వారికి సహకరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ,శాంతి భద్రతల దృష్ట్యా గ్రామాల్లో ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని, ఆన్లైన్, సైబర్ మోసగాళ్ల వలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న,పోతుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత జయభేరి



## వందో చిత్రంలో ముగ్గురు హీరోయిన్లు?

అగ్ర హీరో అక్కినేని నాగార్జున ప్రస్తుతం తన 100వ సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు. తమిళ దర్శకుడు రా.కార్తీక్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఓ మినీ షెడ్యూల్‌ని కూడా పూర్తి చేశారని సమాచారం. ఇదిలావుంటే.. ఈ సినిమాలో నాగ్‌కు జోడీగా ముగ్గురు కథానాయికలు నటిస్తారట. వారిలో ఒకరుగా టబు ఇప్పటికే ఫైనల్ అయ్యారు. తాజాగా మరో హీరోయిన్ పాత్రకు సుస్మితాభట్‌ను ఖరారు చేసినట్టు తెలిసింది. మూడో కథానాయికగా ఓ స్టార్ హీరోయిన్‌ని ఎంపిక చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. పవర్‌ప్యాక్డ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉండబోతున్నదని, మునుపెన్నడూ చూడని కొత్త నాగార్జునను ఇందులో చూస్తారని చిత్రబృందం చెబుతున్నది. నాగచైతన్య, అఖిల్ కూడా ఇందులో ఓ కీలక పాత్రలు పోషించనున్న విషయం తెలిసిందే. ప్రతిష్టాత్మక అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై రూపొందుతున్న ఈ పాన్ ఇండియా సినిమా వచ్చే ఏడాది చివర్లో విడుదల కానున్నది.

## ఆ వార్తలను నమ్మొద్దు!



ఎన్టీఆర్, ప్రశాంత్‌నీల్ కాంబినేషన్‌లో 'డ్రాగన్' (టైటిల్ ఇంకా ఖరారు కాలేదు) చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. హై ఇంటెన్సిటీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్న ఈ చిత్రంలో ఎన్టీఆర్ పాత్ర అత్యంత శక్తివంతంగా ఉంటుందని చెబుతున్నారు. మాఫియా నేపథ్య కథాంశమిదని సమాచారం. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్నది. ఓ కీలకమైన షెడ్యూల్ కోసం చిత్రబృందం ఈ నెల రెండోవారంలో యూరప్‌కు పయనం కానుంది. తాజాగా ఈ సినిమాపై సోషల్‌మీడియాలో వస్తున్న ఓ రూమర్‌పై దర్శకుడు ప్రశాంత్‌నీల్ స్పష్టతనిచ్చారు. ఈ సినిమా నిడివి ఎక్కువ కావడంతో రెండో భాగాన్ని కూడా తీసే ఆలోచనలో మేకర్స్ ఉన్నారని ప్రచారం జరుగుతున్నది. ప్రశాంత్‌నీల్ డైరెక్ట్ చేసిన 'కేజీఎఫ్' రెండు భాగాలుగా తెరకెక్కింది. 'సలార్' రెండో భాగం కూడా 'శౌర్యాంగపర్వం'గా రానుంది. ఈ నేపథ్యంలో 'డ్రాగన్' కూడా రెండు భాగాలుగా వస్తుందని రూమర్ మొదలైంది. ఈ వార్తలను ప్రశాంత్‌నీల్ టీమ్ ఖండించింది. సినిమాపై వస్తున్న ఊహాగానాలను నమ్మొద్దని, కేవలం ఒకే భాగంగా రానున్న శక్తివంతమైన కథ ఇదని పేర్కొంది. దాంతో రూమర్స్‌కు చెక్ పడినట్లయింది.



## ఎంత పనిచేశావ్ అమ్మడు..


ఆర్ ఎక్స్ 100 వంటి బ్లాక్ బస్టర్ తర్వాత పాయల్ రాజ్‌పుత్ చాలా సినిమాల్లో నటించింది. కానీ సక్సెస్ మాత్రం పడలేదు. అయితే తనను హీరోయిన్ గా తెలుగు తెరకు పరిచయం చేసిన డైరెక్టరే మళ్లీ ఆమెకు బ్లాక్ బస్టర్ హిట్ ఇచ్చాడు. అజయ్ భూపతి, పాయల్ రాజ్ పుత్ కాంబినేషన్ లో వచ్చిన రెండో సినిమా మంగళవారం. సైకలాజికల్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ సినిమాలో నందిత శ్వేత, అజయ్ ఘోష్, అజ్మల్, దివ్య పిళ్లై తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. 2023 నవంబర్ 17న ప్రేక్షకుల ముందుకు వచ్చిన మంగళవారం సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. సినిమాలో కొంచెం బోల్డ్ కంటెంట్ ఉన్నా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. ముఖ్యంగా ఈ సినిమాలో పాయల్ రాజ్ పుత్ నటన హైలెట్ అని చెప్పుకోవచ్చు. మంగళవారం తర్వాత మళ్లీ ఆ రేంజ్ హిట్ కోసం ఎదురు చూసిన పాయల్ కు మంగళవారం సినిమా బ్లాక్ బస్టర్ నిచ్చింది. డైరెక్టర్ కు కూడా మంచి పేరు తీసుకొచ్చింది. అయితే మంగళవారం సినిమాలో హీరోయిన్ గా పాయల్ రాజ్ పుత్ ఫస్ట్ ఛాయిస్ కాదట. ఆమె కన్నా ముందు డైరెక్టర్ అజయ్ భూపతి ఇద్దరు హీరోయిన్లను సంప్రదించాడట. అయితే కథ మరీ బోల్డ్ గా ఉండడంతో రిజెక్ట్ చేశారట. అందులో మొదటగా చెప్పుకోవాల్సింది అదితి రావు హైదరి. అజయ్ భూపతి తెరకెక్కించిన మహా సముద్రం సినిమాలో అదితీ హీరోయిన్ గా నటించింది. దీంతో మంగళవారం సినిమా కథను కూడా మొదట అదితీ రావు హైదరీకే చెప్పాడట. కానీ ఎందుకో గానీ ఆమె ఈ సినిమాపై పెద్దగా ఇంట్రెస్ట్ చూపించలేదట. అలాగే 'సిద్ధూ ఫ్రమ్ శ్రీకాకుళం, డార్లింగ్, ఆర్య2' వంటి సినిమాల్లో నటించిన హీరోయిన్ శ్రద్ధదాస్‌ను కూడా అనుకున్నారట. కథ కూడా వినిపించారట. అయితే ఆమె కూడా ఎందుకో పెద్దగా ఇంట్రెస్ట్ చూపించలేదట. దీంతో ఫైనల్ గా మళ్లీ పాయల్ రాజ్ పుత్ నే కథానాయికగా తీసుకున్నారట అజయ్ భూపతి. అలా మొత్తానికి మంగళవారం సినిమా పట్టాలెక్కిందట. ఇక ఆ తర్వాత ఏమైందో అందరికీ తెలిసిందే కదా.

## ఏం అందం రా బాబూ.. కట్టిపడేస్తోన్న వయ్యారం..



తమిళ చిత్రపరిశ్రమలో అత్యధిక ఫాలోయింగ్ ఉన్న హీరోయిన్లలో దివ్య భారతి ఒకరు. జీవీ ప్రకాష్ హీరోగా నటించిన బ్యాచిలర్ సినిమాతో కథానాయికగా తెరంగేట్రం చేసింది ఈ ముద్దుగుమ్మ. ఫస్ట్ సినిమాతో అందం, అభినయంతో ఒక్కసారిగా సెన్సేషన్ అయ్యింది ఈ వయ్యారి. ఆ తర్వాత మరోసారి జీవీ ప్రకాష్ సరసన జతకట్టింది. అలాగే తమిళంలో వరుస అవకాశాలు అందుకుంటుంది. మరోవైపు సుడిగాలి సుధీర్ సరసన గోట్ చిత్రంతో తెలుగు పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అయ్యింది. ఇటీవలే ఈ మూవీ షూటింగ్ కంప్లీట్ అయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే అడియన్స్ ముందుకు రానుంది. మరోవైపు సోషల్ మీడియాలో ఏదోక పోస్ట్ చేస్తూ సందడి చేస్తుంది దివ్య భారతి. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన బంగారు రంగు చీరలో ఫోటోషూట్స్ అందరిని మెస్మరైజ్ చేస్తున్నాయి. బంగారు రంగు చీరకట్టులో ట్రెడిషనల్ లుక్ తో మరింత అందంగా ముస్తాబయ్యింది దివ్య భారతి. ప్రస్తుతం ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ వైరల్ గా మారాయి. ఇటు ట్రెడిషనల్.. అటు గ్లామర్ ఫోటోషూట్లతో నెట్టింట నానా రచ్చ చేస్తుంది ఈ వయ్యారి. ప్రస్తుతం ఈ బ్యూటీ తెలుగులో మరిన్ని అవకాశాల కోసం ఎదురుచూస్తుంది. తెలుగులో ఆమె నటిస్తున్న గోట్ చిత్రానికి నరేష్ కుప్పిలి దర్శకత్వం వహిస్తుండగా.. ఇదివరకు విడుదలైన పోస్టర్స్, సాంగ్స్ ఆకట్టుకున్నాయి. ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నారు.

## విషాదం కారణంగా వినోదానికి బ్రేక్




కర్నూలు సమీపంలో జరిగిన భారీ రోడ్డు ప్రమాదానికి చెందిన విషాదం ఇంకా మరువకముందే.. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో జరిగిన మరో ఘోర రోడ్డు ప్రమాదం తెలుగు రాష్ట్రాలను ఉలిక్కిపడేలా చేసింది. తాండూరు డిపోకు చెందిన టీఎస్ఆర్టీసీ బస్సుని కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టడంతో 24మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటన పట్ల పలువురు సినీ ప్రముఖులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

ఈ విషాదం కారణంగా సినిమా అప్‌డేట్‌లను పంచుకోవడం సరికాదని కొన్ని చిత్ర నిర్మాణ సంస్థలు సోమవారం విడుదల చేయాల్సిన అప్‌డేట్లను వాయిదా వేశాయి. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలు ఈ విషాదం నుంచి త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తూ తమ సోషల్ మీడియా ద్వారా సానుభూతి వ్యక్తం చేశాయి.

బాలకృష్ణ కథానాయకుడిగా మలినేని గోపీచంద్ దర్శకత్వంలో వృద్ధి సినిమాస్ పతాకంపై సతీశ్ కిలారు నిర్మిస్తున్న చిత్రం ఈ నెల 7న పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానున్నది. ఇందులో నయనతార కథానాయికగా ఎంపికయ్యారు. హిస్టారికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ సినిమాలో నయనతార ఓ మహారాణి పాత్రలో కనిపించబోతున్నారు. దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను సోమవారం విడుదల చేయనున్నట్టు మేకర్స్ గతంలో ప్రకటించారు.

అయితే.. చేవెళ్ల బస్సు ప్రమాద దుర్ఘటన కారణంగా ఈ అప్‌డేట్‌ను వాయిదా వేస్తున్నట్టు చిత్ర నిర్మాణ సంస్థ ప్రకటించింది. అలాగే.. కార్తీక్ దండు దర్శకత్వంలో నాగచైతన్య హీరోగా నటిస్తున్న 'NC 24'(వర్కింగ్ టైటిల్) సినిమాకు సంబంధించిన అప్‌డేట్‌ను కూడా సదరు మేకర్స్ వాయిదా వేశారు. ఈ సినిమాలో చైతూకు జోడీగా మీనాక్షి చౌదరి నటిస్తున్నది. ఆమె పాత్రకు సంబంధించిన అప్‌డేట్‌ను సోమవారం విడుదల చేయాలని చిత్రబృందం భావించారు. చేవెళ్ల ఘటన కారణంగా ఈ అప్‌డేట్‌ని నేటికి(మంగళవారం) వాయిదా వేశారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**